విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, అక్టోబరు 2024

ఇంటి స్థలాలు సాధించేలా వినతిపత్రాలివ్వండి

- ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు
- కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ :: ఇంటి స్థలాలు సాధించేలా అర్హులైన లబ్ధిదారులతో సచివాలయ స్థాయిలో వినతి పత్రాలివ్వాలని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వ రావు సిపిఐ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కే.రామాంజనేయులు హాజరయ్యారు. ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే సీపీఐ శత జయంతి ఉత్సవాల జయప్రదం కోసం అందరు పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఐ పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీని కూడా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా పార్టీ శాఖలను, ప్రజా సంఘాలను జిల్లా వ్యాప్తంగా విస్తృత పరిచేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి పట్టణ ప్రాంతంలో రెండు సెట్లు, గ్రామాల్లో మూడు ఇవ్వాలని నవంబర్ 18వ తేదీన సచివాలయ స్థాయిలో అర్హత కలిగిన పేదలతో అర్జీలిచ్చే ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను అమలు చేసేలా సిపిఐ పార్టీ శ్రేణులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. గతంలో చంద్రబాబు కట్టించిన టిడ్కో గృహాలు తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అవి అందజేసేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి సిపిఐ శత వసంతాల వేడుకలు చేసుకుంటుందని, అందుకు పార్టీ శ్రేణులు శతవసంతాలను ఘనంగా

జరిగేలా కృషి చేయాలన్నారు. బలమైన పార్టీ నిర్మాణమే తక్షణ కర్తవ్యంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు భావించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంగం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి జి.నాగరాముడు, ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ ధనుంజజయుడు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, జిల్లా సమితి సభ్యులు సంజీవులు, రమేష్ బాబు, సుబ్బారెడ్డి, సామెల్, హరినాథ్, డి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వై భార్గవ్, బాలకృష్ణ, ప్రతాప్, నరసింహులు, నారాయణ, జిలాని బాషా, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో పాలకొమ్ము చెట్టుపై వాగ్వివాదం

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాలకొమ్ము చెట్టుపై వాగ్వివాదంతో సభ గందరగోళంగా మారింది. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావే శాన్ని మంగళవారం చైర్పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన

మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి నిర్వహించారు. పట్టణం లోని నాగులకుంట రోడ్డులోని పాల కొమ్మ చెట్టుకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, అటువంటి స్థలంలో చెట్టును నరికేసి దుకాణాలు ఎలా నిర్మిస్తారని కౌన్సి లర్ సమద్, సాదిక్ బాష, కలామ్ లు ప్రశ్నించారు. 2017 లో పాలకొమ్ము చెట్టు పడగొట్టారని ఇప్పుడెందుకు ఈ విషయాన్ని రాద్ధాంతరం చేస్తున్నారని కౌన్సిలర్ ఖండే శ్యాం సుంధర్ లాల్ పేర్కొన్నారు. వ్యవహారం కోర్టు పరిధిలో ఉందన్నారు. అనంతరం ఎన్జీవో కాలనీ లలితనగర్‌లో బృహత్తర ప్రణాళికలోని రోడ్డును కుదించడం తగదని ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి అభ్యంతరం తెలిపారు. పేదలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే 30 అడుగుకు కుదించారని కూడా నిర్ణయం తీసుకుందని టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి తెలిపారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 30 అడుగులకే రహదారిని కుదించారని వైస్ చైర్మన్ పామ్షావలి అన్నారు. 25వ వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ నూనెపల్లె ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న వారికి నోటీసులు ఇచ్చి ఖాళి చేపించాలని కోరారు. తప్పకుండా అలాగే చేస్తామని కమిషనర్ అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని, శానిటేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు. కౌన్సిలర్ దేశం సులోచన మాట్లాడుతూ మా వార్డులో చెత్త సేకరణ కోసం తప్పకుండా ఓ ట్రాక్టర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి...

విశాలాంధ్ర-వెల్దుర్తి : స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు జి.నాగమద్దయ్య, అధ్యక్షతన జనరల్ బాడీ మీటింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిధిగా ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు బి.మాధవస్వామి హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కుల కొరకు అనేక సమ్మెలను ఆందోళన చేసి 44 చట్టాలను సాధించిన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మండల కేంద్రాల్లో జెండాలు ఎగురవేసి సభలు, ప్రదర్శనలు నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర టిడిపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన దేశ సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు, ఆటో అమాలి చేనేత వ్యవసాయ కార్మికు లకు అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం సాధించేందుకు, ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం స్కూలు ఆయాలంటే స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు, అలాగే విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుందాం అన్నారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ మౌలాలి, హరి,చిన్న, వ్యాపార సంఘం ప్రధాన కార్యదర్శి అనిల్, మినీ ఆటో స్టాండ్ అధ్యక్షుడు బి.రాఘువేంద్ర,షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

రైలు పట్టాలపై దూకి యువకుడు ఆత్మహత్య ..

విశాలాంధ్ర-నంద్యాల నంద్యాల రైల్వే స్టేషన్‌లో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్లాట్‌ఫారంపై ప్రయాణిస్తున్న సమయంలో ఆటో డ్రైవర్ ఫరూక్ పట్టాలపైకి దూకాడు. క్షణాల్లో రైలు అతనిపై దూసుకెళ్లింది. రెండు కాళ్లు తెగి పది నిమిషాల సేపు మృత్యువుతో పోరాడి చని పోయాడు. ఈ దారుణ సంఘటన చూసిన వందలాది మంది ప్రయాణికులు భయాం దోళనకు గురయ్యారు. కాల్‌మనీ వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. నంద్యాల పట్టణంలోని సలీమ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఫరూక్ ఆటో డ్రైవర్. అతనికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుటుంబ పోషణతో అప్పుల భారమై

ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆత్మహత్యకు నిర్ణయం తీసుకొన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మంగళవారం తెల్ల వారుజామున రైల్వే స్టేషన్‌లో ప్రశాంతి ఎక్స్ప్రెస్ కోసం ప్రయాణికులు, భద్రతగా ఉన్న ఆర్.పి.ఎఫ్.సిబ్బంది అలెర్ట్ గా ఉన్న సమయంలో పరిగెత్తుకుంటూ వచ్చి ప్లాట్ ఫారం నుండి రైలు కిందికి దూకాడు ఫరూక్. క్షణాల్లో రైలు అతనిపై దూసుకెళ్లి, రెండు కాళ్ళు తెగిపడ్డాయి. దాదాపు పది నిమిషాల సేపు మృతువుతో పోరాడి ఒడి, తుది శ్వాస వదిలాడు ఫరూక్. ఈ హృదయ విదారక సంఘటనను సెల్ ఫోన్లలో తీశారు ప్రయాణికులు. ఫరూక్ మృతదేహానికి నంద్యాల జి.జి.ఎచ్.కు తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర నంద్యాల అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది ఆటో రంగంలో కార్మికులు పనిచేస్తున్నారని, వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని అలాగే ఆటో కార్మికులకు శాపంగా మారిన ఆన్‌లైన్ విధానం

పేరుతో జరిమానాలు అధికంగా వసూళ్లు చేయదానికి తెచ్చిన జీవో నెంబర్ 21ని తక్షణమే రద్దు చేయాలని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రమైన నంద్యాల తహసిల్దార్ కార్యా లయం నందు ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు లేక వారు ఆర్థిక అసమానతలతో జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. కార్మికులకు ఒక రోజుకు వస్తున్న సంపాదనలో కుటుంబం జరగడమే చాలా కష్టంగా ఉందన్నారు. కాగా అధికారులు అక్రమ వసూళ్లు చేయడం చాలా దారుణంగా ఉంద న్నారు. ప్రధానంగా ఆటో కార్మికులు తప్పు చేసారో లేదో తెలియకున్నా ఆర్టీవో, పోలీస్ అధికారులు ఆన్లైన్ పేరుతో చేస్తున్న వసూళ్లు అధికంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆటో కార్మికులు ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు భీమా క్రింద ప్రభుత్వం 15 లక్షలు, సహజ మరణానికి 10 లక్షలు కల్పించాలన్నారు. ఆటో కార్మికులకు ఆటో నగర్ కాలనీ ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలన్నారు. పట్టణ మండల కేంద్రాల్లో ఆటో కార్మికులకు ఆటో స్టాండ్ల కు స్థలాలు ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమన శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు ఓం శీను, జగదీషరెడ్డి, నరసింహ, సామెలు, సిద్ధిక్ పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాలలో ఘనంగా ధన్వంతరి జయంతి

విశాలాంధ్ర-పాములపాడు : ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ డి.సావిత్రి ధన్వంతరి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ధన్వంతరి చిత్రపటానికి ఆయుర్వేద వైద్యాధికారిణి డి.సావిత్రి, లైబ్రరి యన్ కృష్ణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్యాధికారిణి డి.సావిత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో కీళ్లనొప్పులకు, కాలేయ సమస్యలకు, చర్మ వ్యాధులకు, దగ్గు, ఆయాసం, జ్వరం, రక్తపోటు, మూత్ర రోగాలకు మందులు ఉన్నాయని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ మహబూబ్ బాషా,సిబ్బంది పాల్గొన్నారు.

విదేశీ విద్యపై దృష్టి సాధించాలి

విశాలాంధ్ర-పాణ్యం .. ఇంజనీరింగ్ విద్యార్థులు విదేశీ విద్యపై దృష్టి సారించాలని శాంతిరాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం అన్నారు. మండలంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఈఈఈ, మైక్రోవేవ్ థియరీ అండ్ టెక్నాలజీ సొసైటీ విద్యార్థి అధ్యాయం ఆధ్వర్యంలో కనా కాస్మోస్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈసీఈ, సీఎస్ఈ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కెరీర్ల వైపు మరో అడుగు, విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య అవకాశాలు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రముఖ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న కోర్సులు, అడ్మిషన్ ప్రక్రియ, స్కాలర్ షిప్‌లు, ఫెలోషిప్‌లు, వీసా ప్రక్రియ, విదేశీ ఉద్యోగ మార్కెట్‌లో ఉద్యోగఅవకాశాలు, వర్కింగ్ వీసాల రకాలు వివరించారు.

తాగునీటి, పారిశుధ్య పనులు వేగవంతం

విశాలాంధ్ర రుద్రవరం . మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుంచి 7 డయేరియా కేసులు నమోదు కావడంతో అధికారులు పారిశుధ్య, తాగునీటి క్లోరినేషన్ పనులు వేగవంతం చేశారు.

ఆయా కాలనీలలో డయేరియా సోకిన వారిని ఆళ్లగడ్డ, నంద్యాల ప్రభుత్వ వైద్య కేంద్రాలకు మెరుగైన వైద్యం కోసం తరలిస్తున్నారు. పలు కాలనీలలో ఇప్పటికే జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మనోహర్, డిఈ రవికుమార్, తహసిల్దార్ మల్లికార్జునరావు, ఎంపిడివో భాగ్యలక్ష్మి, ఏఈ సుబ్రహ్మణ్యం వైద్య సిబ్బంది కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ పరిస్థితిని పరిశీలిస్తున్నారు. 6 చోట్ల డైరెక్ట్ పంపింగ్ పథకాలు ఉండగా ప్రస్తుతము రెండుచోట్ల అధికారులు ఏర్పాటు చేశారు.

ఫామాయిల్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తు ఉందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం

తుడుమలదిన్నె గ్రామంలో పామ్ ఆయిల్ సాగు చేసేందుకు ముందుకు వచ్చిన రైతులు పేరెడ్డి శివరామిరెడ్డి, మోహన్ రెడ్డిలకు సంబంధించిన 12 ఎకరాల సాగు పొలాన్ని పరిశీలిం చారు. జిల్లాలో 400 హెక్టార్లలో పామాయిల్ సాగుకు ప్రభుత్వం అను మతి ఇచ్చిందన్నారు. ఉయ్యాలవాడ మండలానికి 14 హెక్టార్లు నిర్ణయిం చారు. ఈ పంట సాగుచేసె రైతుకు ప్రభుత్వం హెక్టారుకు ఏడాదికి రూ.5,250లు చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ.21 వేలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కోవెలకుంట్ల ఉద్యానవనశాఖ అధికారిని ధరిణి, తుమ్మల ఆయిల్‌ఫామ్ కంపెనీ అధికారి అంజిబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

యాగంటి క్షేత్రం లెక్కింపు ..

విశాలాంధ్ర, బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి ఉమా మహేశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీలు తెరచి లెక్కించగా (9 నెలల 24రోజులు) రూ.44,25,787 నగదు లభించింది. బంగారం వెండి ఏమీ లభించలేదని ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.చంద్రుడు తెలిపారు. బనగానపల్లె తనిఖీ అధికారి పి.హరిశ్చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు ..

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: కలుగొట్ల గ్రామానికి చెందిన రవీంద్రనాథ్ రెడ్డిని మంగళవారం అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 73 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. రవీంద్రనాథ్ రెడ్డి అక్రమంగా మద్యం బాటిళ్లు తన ఊరికి తీసుకెళ్తుండగా సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు చెప్పారు.

పురపాలక సంఘంలో... డంపు యార్డు పరిష్కారానికి కృషి

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారూఫ్ ఆసియా

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్ : పట్టణ ప్రజలకు డంపు యార్డు సమస్య పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా పురపాలక సంఘంలో కౌన్సిల్ సమావేశాలను ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా అజెండా ప్రవేశపెడతామని ఆత్మకూరు పురపా లక సంఘం చైర్మన్ డాక్టర్ మారూఫ్ ఆసియా మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం.ఎ. రషీద్ లు పేర్కొన్నారు మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతనంలో జరిగిన 13 అంశాలపై అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు కౌన్సిలర్ల ముందు ప్రవేశపెట్టిన అజెండాలో 12

అంశాలను కౌన్సిల్ తీర్మానం చేసిందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎం ఎ రషీద్ లు మాట్లాడుతూ నంద్యాల టర్నింగ్ లో డివైడర్ కు రోడ్డు మధ్యలో బటర్ఫ్లై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తూ విద్యుత్ కాంతులతో పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపట్టే విధంగా ముందుకు వెళ్తామని అన్నారు డ్రైనేజీ కాలువలు అంతర్గత సి.సి రోడ్లు విద్యుత్ దీపాలు విద్యుత్ స్తంభాలు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా కృషి చేస్తామని సూచించారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మేనేజర్ ఆర్ ఐ నాగబ్రహ్మం మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్ వార్డు కౌన్సిలర్లు సుగుణమ్మ పాణ్యం పార్వతి లక్ష్మమ్మ ఖైరున్ బి గౌస్ లాజం యూనిస్ మారుబోతుల విజయ్ రంగస్వామి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంగారు కోసమే ఆర్ఎంపీని అంతమొందించారు

విశాలాంధ్ర, కొలిమిగుండ్ల : రెండున్నర తులాల బంగారు కోసమే ఆర్ఎంపీ డాక్టర్ను అతి దారుణంగా హత్య చేశారని సిఐ రమేష్ బాబు తెలిపారు. ఈనెల 25న కనిపించకుండా పోయి 26న కాలువలో శవమై తేలిన ఆర్.ఎం.పి హత్య మిస్టరీని స్థానిక పోలీసులు చేదించారు. డాక్టరును అతి దారుణంగా హత్య చేసిన ముగ్గురు నిందితులను మంగళవారం కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్లో సీఐ రమేష్ బాబు మీడియా ముందు

ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. బెలుం గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ పనిచేస్తున్న ఎల్లాల కొండయ్య ఈనెల 25న బెలుం సింగవరం గ్రామ సమీపంలోని తోటలో ఉన్న ధనపాటి ఆనందరెడ్డి భార్య మహేశ్వరమ్మకు వైద్య చికిత్స అందించడానికి స్కూటీపై వెళ్ళాడు. బంగారు చైను, ఉంగరాలతో ఉండే కొండయ్య ను హత్య చేసి కాజేయడానికి వారిద్దరితోపాటు వారి కుమారుడు విశ్వనాథరెడ్డి కలిసి అప్పటికే ప్రణాళిక రూపొందించుకున్నారు. కొండయ్య వారి ఇంట్లోకి వెళ్లిమహేశ్వరమ్మ జబ్బు లక్షణాలను అడిగి సూదిలోకి మందు తీస్తుండగా విశ్వనాథ్ రెడ్డి, ఆనంద్ రెడ్డిలు అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న వ్యవసాయ పనిముట్లు పలుగులతో (ఇనుప రాడ్లు) తలపై మోదీ హత్య చేశారు. కొండయ్య మెడలో ఉన్న బంగారు గొలుసు,రెండు ఉంగరాలను తీసుకున్నారు. విశ్వనాథరెడ్డి మోటార్ సైకిల్ పై అదే రోజు రాత్రి కొండయ్య మృతదేహాన్నితీసుకెళ్లి గ్రామ సమీపంలోని జిఎన్ఎస్ఎస్ కాలువలో పడేశారు.ఆ తర్వాత కొండయ్య స్కూటీని, మందుల బ్యాగును కూడ కాలువలో పడేశారు. 25నే కొండయ్య భార్య తన భర్త కనిపించలేదనిస్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు కొండయ్య కోసం వెతుకు తుండగా 26వ తేదీన జీఎన్ఎస్ఎస్ కాలువలో మృత దేహం ఉన్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి చూడగా కొండయ్య గుర్తించారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసుకుని విచా రణ చేపట్టగా నిందితులు దొరికారన్నారు. ఆనంద్ రెడ్డి రూ.3 లక్షల వరకు అప్పులు చేసాడని, రుణదాతలు ఒత్తిడి చేయడంతో బంగారు చైను, ఉంగరాలతో ఉన్న కొండయ్యను హత్య చేసినట్లు ముగ్గురు నిందితులు ఒప్పుకున్నారు. హత్యకు ఉపయోగించిన రెండు రాడ్లు, రెండున్నర తులాల బంగారు చైను, రెండు ఉంగరాలు స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో హత్య కేసును చేదించామని తెలిపారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే చంద్రబాబు లక్ష్యం..

- ఎమ్మెల్యే గిత్త జయసూర్య

విశాలాంధ్ర కొత్తపల్లి : రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రం అవినీతిమయంగా మారి అభివృద్ధి లేదు అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నాడన్నారు. కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కొత్తపల్లి మండల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. తహసిల్దార్ ఉమారాణి ఎంపీడీవో దాసరి మేరి డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న ఏపీఎం పుల్లయ్య పశువైద్యాధికారి భువనే శ్వరి మండల వ్యవసాయ అధికారి మహేష్ వైద్యులు జబ్బీర్ దీపా నాగవేణి విజ యేంద్ర మహమ్మద్‌బేగ్ టిడిపి మండల కన్వీనర్‌నారాపురెడ్డి క్లస్టర్ కోఆర్డినేటర్ లింగస్వామిగౌడ్ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం చేసుకోండి..

విశాలాంధ్ర, మిడుతూరు : మండలంలో 3,914 మంది ప్రజలు వారి బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ కార్డుతో అనుసంధానము జరగలేదని ఎంపీడీవో దశరథ రామయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం కాని వారి వివరాలు.. కలెక్టర్ కార్యాలయం నుండి సచివాలయాలకు వచ్చాయని, సచివాలయ సిబ్బంది మీకు ఫోను ద్వారా ఎవరికైతే ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానము జరగలేదో వారికి ఫోన్ ద్వారా తెలియజేస్తే వెంటనే బ్యాంకుకు వెళ్లి ఆధార్ కార్డుతో బ్యాంక్ అకౌంట్‌ను అనుసంధానం చేసుకోవాలన్నారు. లేనియెడల భవిష్యత్తులో ఏమైనా ప్రభుత్వం నుండి వచ్చు బెనిఫిట్స్ మీకు అకౌంట్‌కు జమ కావని తెలిపారు. ఒకవేళ అకౌంట్ డెడ్ అయితే కొత్త అకౌంట్‌ను దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌లో కానీ బ్యాంకులో కానీ మరొక అకౌంటును ఓపెన్ చేసుకొని ఆధార్ కార్డుకు అనుసంధానం చేసుకోవాలన్నారు.

మినుము, శెనగ పంటలపై అవగాహన

విశాలాంధ్ర - పాములపాడు :- మండలంలోని ఇస్కాల మరియు తుమ్మలూరు గ్రామంలో మినుము శనగ పంటలపై పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్‌రెడ్డి, సిరికల్చర్ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినుము మరియు శనగ పంట వేసే ముందు ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని, ముందు వచ్చే వేరుకుల్లు, తెగులు రాకుండా నివారించుకోవచ్చని పంట మొదటి దశలో వేప కషాయాన్ని లేదా వేప నూనెను చల్లుకోవాలని పచ్చ పురుగు, లద్దె పురుగు రాకుండా విషపు ఎరలను సాయంత్రం పూట పొలంలో చల్లలని, తెల్ల పచ్చ దోమ రాకుండా పసుపు నీలం రంగు బుట్టలను పొలంలో పాతుకోవాలని రెక్కల పురుగు నివారణ కోసం లింగాకార బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని వారు తెలిపారు. ప్రతి రైతు రబీ సీజన్లో పంటల బీమా చెల్లించి పంటలకు బీమా చేసుకోవాలని తెలిపారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం ..

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండల పరిధిలోని వల్లంపాడు, లింగాల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగామండల వ్యవసాయ అధికారి నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రబిలో గ్రామ యూనిట్‌గా సెనగ పంట, వరి, జొన్న మినుము పంటలు మండలం యూనిట్‌గా, వేరుశనగ, ఉల్లి పంటలు జిల్లా యూనిట్‌గా దిగుబడి ఆధారిత పంటల బీమా నమోదు చేయడం జరుగు తుందని తెలిపారు. రైతులు ఈ పంటలు సాగుచేసిన రైతులు రబీ పంటల బీమా ప్రీమియం రైతులు స్వచ్ఛందంగా బ్యాంకులను, కామన్ సర్వీస్ సెంటర్లను, గ్రామ సచివాలయాల్లో చెల్లించి రసీదు పొంది, సంబంధిత క్రాప్‌ను ఈ పంటలో నమోదు చేసుకోవాలన్నారు. సెనగ పంటలో తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉన్నందు వలన విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కుదింపు తగదు

- మాజీ ఎమ్మెల్యే భూమా

విశాలాంధ్ర-నంద్యాల .. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్‌లో లలితానగర్‌లో ప్రభుత్వ స్థలం కుదింపును మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా ఖండించారు. తులసివనంలో భూమా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో భూమా మాట్లాడుతూ కౌన్సిల్‌లో వైసిపి సభ్యులు అధికంగా ఉండడంతో ప్రభుత్వ స్థలాన్ని ప్రవేటు వ్యక్తులకు కుదించడం తగదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 80 అడుగుల రోడ్డు ఉన్న సమయంలో నిర్మాణాలు చేపట్టే సమయంలో అభ్యంతరం చెప్పడంతో అప్పట్లో నిలిపివేసిన విషయాన్ని గుర్తుచేశారు. రోడ్డును 60 అడుగుల నుంచి ఇప్పుడు 30 అడుగులకు కుదించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధికి తాము ఆటంకం కాదని, అభివృద్ధి పేరిట ఫుట్ పాత్‌లపై ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పే కమిషనర్ రేపు ఆక్రమణలు తొలగించడానికి జేసిబిలు ఎలా తీసుకొని వెళతారని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఎంత దూరం అయినా వెళతానని పేర్కొన్నారు. టిడిపి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి మాట్లాడుతూ 30 అడుగులు కూడా లేదని, నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. సూత్రధారులు, పాత్రధారులు అన్ని విషయాలు త్వరలో బహిర్గతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ క్లస్టర్ ఇంఛార్జి మాజీ కౌన్సిలర్ మంచాల విజయ భాస్కర్ రెడ్డ, మారం వినయ్ కుమార్, వార్డ్ ఇంఛార్జి నసీరబేగం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి రూ.30 లక్షల విరాళం

విశాలాంధ్ర బనగానపల్లె: స్థానిక మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కార్యాలయంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం నంద్యాల జిల్లా మహిళా సమాఖ్య ఆద్వర్యంలో సేకరించిన విరాళాల మొత్తం రూ. 30 లక్షల చెక్‌ను రాష్ట్ర మంత్రి బీసీ జనార్తన్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి స?హాయ నిధికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏపీఎం అద్దాకుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బొల్లవరంలో మొక్కజొన్న బస్తాలు చోరీ

విశాలాంధ్ర. నందికొట్కూరు .. గ్రామానికి చెందిన వేల్పుల చిన్న స్వామన్న రెండు ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశాడు.పంట చేతికి రావడంతో శనివారం కంకులను కోత కోసి బస్తాలలో నింపి పొలంలోనే ఉంచి ఇంటి వచ్చేశాడు. ఆదివారం ఉదయం పొలానికి వెళ్ళి చూడగా 15 బస్తాలు తగ్గినట్లు గ్రహించాడు. ఈ విషయాన్ని బహుజన సమాజ్ ఫ్రేంట్ నాయకు రాలు వేల్పుల జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. మొక్కజొన్న కంకులు 15 బస్తాలు అదే గ్రామానికి చెందిన గొల్ల రాముడు దొంగలించా దని బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్లో ఆదివారం వేల్పులజ్యోతితో కలిసి ఫిర్యాదు చేశాడు పోలీసులు విచారణ చేపట్టారు.

మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలన

విశాలాంధ్ర, బనగానపల్లె: పట్టణంలొని అవుకుమెట్టలో నిరుపయోగంగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ ను రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. గత ప్రభుత్వంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంచినీరు రాకుండా నిరుపయెగంగా ఉంచారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను త్వరితగతిన మరమ్మత్తులు చేయించి, మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఏఈ సాయి కృష్ణ, ఎస్సై దుగ్గిరెడ్డి, టిఎస్ఆర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరించిన మంత్రి బీసీ

విశాలాంధ్ర బనగానపల్లె: ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు సీకరించారు.. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా మరి కొన్ని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఆయుర్వేదంతో ఆరోగ్యకర జీవితం

విశాలాంధ్ర - వెలుగోడు : ఆయుర్వేద వైద్యంతో ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితం లభిస్తుందని ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ నాగరాజు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యం, సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవ ముగింపు సమావేశం వెలుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వైద్య విధానం గురించి విద్యార్థులకు వివరించారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-చాగలమర్రి : సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలిపారు. మంగళవారం డి.కొత్తపల్లె, కొలుములపేట గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 30, అక్టోబరు 2024

జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్ చేసి రైతులను ఆదుకోవాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర, తుగ్గలి: జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్‌గా చేసి రైతులను ఆదుకోవాలని అలాగే ఎప్పటికీ త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్న జొన్నగిరి గ్రామ వాసులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మంగళవారం పందికోన రిజర్వాయర్ ను పరిశీలించడానికి వెళుతూ అదే మార్గంలో ఉన్న జొన్నగిరి చెరువును పరిశీలించారు. జొన్నగిరి చెరువు క్రింద 266 ఎకరాలు సాగుచేయడానికి అవకాశం ఉన్నప్పటికీ పూర్తిగా కంపచెట్లతో నిండి ఉండడం చూసి చలించిపోయారు. వెంటనే ఈ కంపచెట్లను ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులను ఉపయోగించి కంపచెట్లను పూర్తిగా తొలగించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం వర్షాకాల ప్రభావంతో జొన్నగిరి చెరువు పూర్తిగా నీటితో ఉన్నప్పటికీ రైతులు ఈ నీటిని వినియోగించు కోలేక పోతున్నారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే కంప చెట్లను తొలగించి రైతులను ఆదుకోవాలని అన్నారు. అలాగే ఈ జొన్నగిరి చెరువుకు హంద్రీ నివా ద్వారా నీటిని మళ్లించడానికి వెంటనే పైపులైన్లు వేసే చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ను,కమిషనర్ విష్ణు తేజను కలిసి ఈ విషయం తెలియ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్,కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబీ రసూల్,తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, ఎంపీపీ ఎర్రనాగప్ప, రఘు, జొన్నగిరి సీపీఐ నాయకులు సి.హెచ్ వెంకటేశ్వర్లు, కామన్న, వెంకటేశ్వర రెడ్డి,రఫీ,వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జీఓ 21,31 రద్దుచేయాలి....

ఆటో వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21. 31ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు.మంగళవారం ఆటో కార్మికులు కర్నూలు కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు ఈ ధర్నాకు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గణేష్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మునెప్ప , ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్లు మాట్లాడుతూ ఆటో కార్మికులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆటో కార్మికులకు శాపంగా మారిన జీవో నెంబర్ 21, 31ని రద్దు చేయాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు.

కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సొంత గృహాలను నిర్మించాలని, ప్రమాద బీమా పాలసీని చంద్రన్న భీమాని కార్మికులకు అమలు చేసి ఆటో కార్మికులు ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ పెన్షన్స్‌తో కూడుకున్న సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి వారి పిల్లలకు ఉచిత విద్యను అందించా లని, వర్షాల వల్ల పాడైపోయి యాక్సిడెంట్ అయ్యి ఎంతోమంది ఆటో కార్మికులు మరణిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపైన దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా పాడిన రోడ్లను వేయాలన్నారు,ఈ చలానాను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ప్రభుత్వం పరిష్కరించలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులు కలుపుకొని ఈ సమస్యల డిమాండ్ల కోసం ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేష్ ,జి చంద్రశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు రాము, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగరాజ్ అబ్బాస్ ,శ్రీను , రహిమాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆనందంగా దీపావళి జరుపుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో కర్నూలు... కుల మతాలకు అతీతంగా కర్నూలు నగర ప్రజలందరూ ఆనందంగా సుఖ సంతోషాలతో దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాపులను బుధవారం ప్రారంభించి మాట్లాడుతూ, గతంలో అవినీతి నాయకుల వల్ల క్రాకర్స్ షాపులకు 30 వేలు ఆదాయం వస్తే 40 వేలు లంచాలకే చెల్లించాల్సి వచ్చేదని అన్నారు. క్రాకర్స్ షాపుల నిర్వాహకులు మంత్రి టీజీ భరత్‌ని కలిసి తమ బాధలు చెప్పుకోవడంతో, వారికి ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తానికే షాపులు పెట్టుకునే విధంగా మంత్రి ఏర్పాట్లు చేశాడని అన్నారు. దీంతో ఎస్టీబీసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 100 షాపుల నిర్వాహకులకు దాదాపు పది లక్షల రూపాయలు పైనే మిగిలిందన్నారు. ప్రజలు కూడా ఓటు వేసేటప్పుడు నిజాయితీగా అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు.

ఆర్డీఎస్‌కు నిధులు కేటాయించాలి ..



విశాలాంధ్ర. మంత్రాలయం .. స్థానిక మాలపల్లి వైఎస్ ఆర్ సర్కిల్ నందు సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు ధర్నాకు ఈరన్న అధ్యక్షత వహించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్ మంత్రాలయం సిపిఐ నాయకుడు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసిన కూటమి అధికారంలో వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రైతు సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు అలాగే ఆర్డీఎస్ కుడికాలువకు పులికనుమా వేదవతి వంటి ప్రాజెక్టులను వెంటనే భర్తీ చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు అలాగే మంత్రాలయ నియోజకవర్గంలో గ్రామాలలో ఉపాధి పనులు ఉపాధి లేక యువత వలసలు వెళుతున్నారని అధికారులు ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలు పెంచి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే కొమ్మలదిన్నె నుండి ఎమ్మిగనూరు వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. పత్తికి క్వింటా రూ.10 వేల వరకు ధర పెంచి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామ్ నాయక్ దేవన్న భాస్కర్ రుద్రప్ప అన్వర్ బీరప్ప రాజు గాంధీ నరసింహులు పాల్గొన్నారు

హెచ్ 8 హోటల్‌పై చర్యలు తీసుకోవాలి



విశాలాంధ్ర -బ్యూరో కర్నూలు : ఎయిర్ పోర్టు దగ్గరలో, గోశాల ఎదురుగా ఉన్న హెచ్ 8 హోటల్ యాజమాన్యం కూల్ డ్రింక్స్ ,వాటర్ బాటిళ్లు ఎమ్మార్పీ కంటే ఎక్కువధరలకు విక్రయిస్తూ వినియోగదారుల జేబులకు చిల్లు పెడుతుందని ఇది ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్న హెచ్8 యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న డిమాండ్ చేశారు. మంగళవారం సీఆర్ భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాఫీ రూ.30లు, రూ.20లు ఎమ్మార్పీ ఉన్న టాటా వాటర్ బాటిల్ 25 రూపాయలకు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫుడ్ క్వాలిటీ పైన ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసి వినియోగదారులకు నాణ్యమైన ఫుడ్ అందేవిధంగా, పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హెచ్ 8 హోటల్ ముందే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు బాబయ్య, నగరనాయకులు కాశి పాల్గొన్నారు.

డ్రైవర్లు, లోడర్ల సమస్యలు పరిష్కరించండి



విశాలంధ్ర-కర్నూలు సిటీ: నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేస్తున్న డ్రైవర్లు, లోడర్లకు మధ్యాహ్నం, ఉదయం ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మంగళవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ ఎస్.రవీంద్ర బాబును కలిసి ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ మున్సిపల్ డ్రైవర్లు,లోడర్ల విధులు ఉదయం 5:30 గంటలకు మొదలవుతాయని, డివిజన్ పాయింట్ల వద్ద ఎఫ్ ఆర్ ఎస్ తీసుకుని విధులకు హాజరవుతారని తెలిపారు. లోడింగ్ అయిన చెత్త వాహనములను గార్గేయ పురం వద్ద డంపింగ్ యార్డ్‌లో అన్ లోడింగ్ చేసుకుని తిరిగి నగరంలో చేరుకునేందుకు రెండు లేదా మూడు గంటలు సమయము పడుతుందని తెలిపారు. మార్గమధ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఎదురైతే కొన్ని గంటలు సమయం పడుతుందని చెత్త వాహనాలకు పంచర్లు పడితే ఎక్కువ సమయం పడుతుందన్నారు.వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్నం సమయంలో ఎఫ్ఆర్ఎస్ నుండి నిహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి,ఔట్సోర్సింగ్ సంఘం నాయకులు మాణిక్యం, ఎల్లప్ప, కుమారు, జయరాం, కృష్ణకుమార్, మల్లికార్జున, ఎల్లేష్, ముత్తయ్యలు పాల్గొన్నారు.

ప్రమోషన్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-ఆదోని క్రైమ్ : మున్సిపల్ ఉపాధ్యాయులకు ఎన్నో ఏళ్లగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతు లకు షెడ్యూల్ విడుదల అయ్యిందని ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్రయాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 10 లోపు పదోన్నతులు ఇవ్వకపోతే 2000 డీఎస్సీ ఉపాధ్యాయులు ఆర్థికంగా చాలా నష్టపోతారని పదోన్నతులు ఇవ్వాలని మిస్ యు అభ్యర్థన మేరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ నెల 18న రాష్ట్ర స్థాయి అధికారుల సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఎల్,సాయి శ్రీనివాస్, మల్లు రఘునాథరెడ్డి మునిసిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఇతర సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు ప్రమోషన్ షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మునిసిపల్ ఉపాధ్యాయుల పోస్టు ఉన్నతీకరణ,మునిసిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, అర్బన్ మండల విద్యాధికారి పోస్టులు మంజూరు చేయాలని చేపట్టాలని డిమాండ్ చేశారు.

పాఠశాల భవన నిర్మాణానికి చర్యలు

విశాలాంధ్ర, హొళగుంద: మండలంలోని మార్ల మడకి ప్రాథమికకోన్నత పాఠశాల శిథిలావస్థలో ఉందని పక్కా భవనాల నిర్మాణం కోసం చర్యలు తీసుకున్నామని ఎంఈఓ1 సత్యనారాయణ మంగళవారం తెలిపారు. నాడు..నేడు నిధులు మంజూరైన పనులు ప్రారంభం కాకపో వడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని విద్యార్థులకు విద్యాబోధన ఆగకుండా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నారని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారని అన్నారు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించామని అన్నారు. గతంలో నిర్మించిన భవనాల మెట్లు అధ్వానంగా మారడంతో తొలగించామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు.

2న జడ్పీ స్థాయి సంఘం సమావేశం

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ : జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తేదీన జడ్పీస్థాయి సంఘ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు సీఈఓ జి.నాసరరెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు స్థానిక జడ్పీ కార్యాలయంలోని మీటి సమావేశ భవనంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు గ్రామీణ అభివృద్ధి వ్యవసాయ, సాంఘిక సంక్షేమం విద్య, వైద్య మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం ఆర్థిక ప్రణాళిక పనులకు సంబంధించిన శాఖలపై సమీక్షరిస్తాన్నారు. అందరూ సమయానికి హాజరుకావాలని అన్నారు.

భూ సమస్యలు పరిష్కరించేందుకే సదస్సులు

విశాలాంధ్ర- కల్లూరు: ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దటేకూరు గ్రామంలో తాసిల్దార్ రామాంజనేయులు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జాయింట్ కలెక్టర్ డా.బి నవ్యలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా వినతులు స్వీకరించి సర్వే లో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామానికి స్మశాన భూమిని తక్షణమే కేటాయించాలని, జగనన్న కాలనీకి వెళ్లే రహదారిపై సిసి రోడ్లు వేసి రోడ్డు బాగు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు ,సర్వేయర్ శ్రీనివాసులు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డిరామాంజనేయులు, ఎంపిటిసి ముని స్వామి, గ్రామ సర్పంచ్ పద్మవతమ్మ, మాజీ ఎంపీటీసీ యాగంటయ్య పాల్గొన్నారు.

డీఈఓకు ఘన సన్మానం



విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా విద్యాశాఖ అధికారిగా చేపట్టిన కర్నూల్ డీఈఓను మంగళవారం అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ ప్రెసిడెంట్ వేలపుల సుదర్శన్, యుపిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.క్రిస్టఫర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు రంగనాథ్ రెడ్డి మాజీ అధ్యక్షులు కరుణాకర్ తదితరులు పాల్గొని ఘనంగా పూలమాలతో సత్కరించారు. సామెల్ పాల్ ఎంతో కష్టపడి ఈ స్థాయికి ఎదిగారు అన్నారు. కార్యక్రమంలో యుపిఎస్ సభ్యులు కృపానంద, జొన్నగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర- వెల్దుర్తి : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై.లలిత మంగళవారం అంగన్వాడి సమస్యలపై సిడిపిఓ లుక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీ నుండి 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపల పిల్లలకి ఈ కేవైసీ ద్వారా స్టాకు ఫోటోలు తీసి ఇవ్వలేమని అన్నారు. ఒక్కొక్క సెంటర్ కి 30 మొదలుకొని 100 లోపు పిల్లలు వీరందరినీ ఈ కేవైసీ చేయుటకు పిల్లలు సహకరించరని, ప్రభుత్వం ఏదైనా పని అప్పచెప్పినప్పుడు క్రింది స్థాయిలో సాధ్యమా అసాధ్యమా, పరిగణలోకి తీసుకొని చెప్పాలని, రోజురోజుకీ పని భారం పెరుగుతూ మూడు నాలుగు యాప్స్ లలో సమయం సరిపోక చేయలేక తీవ్రఅనారోగ్యాలకుగురవుతున్నామన్నారు.క్యాప్చర్ ఫోటో తీసి ఇచ్చే విధంగా అధికారులు సవరణలు చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో కామేశ్వరి విజయ కుమారి ప్రతినిధుల బృందం పాల్గొన్నారు.

కర్నూలు జీజీహెచ్ పర్యవేక్షకులుగా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర కర్నూలు వైద్యశాల: కర్నూలు జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన పర్యవేక్షకులుగా డాక్టర్ కే.వెంకటేశ్వర్లు మంగళవారం నియామకమయ్యారు. మాజీ పర్యవేక్షకులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి నూతనంగా నియామకమైన డాక్టర్ కే వెంకటేశ్వర్లును అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన అనుభవం మనకు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ వైద్య బృందం పాల్గొన్నారు.

చిత్తశుద్ధి ప్రతిజ్ఞ చేసిన అధికారులు

విశాలాంధ్ర-బళ్ళారిచౌరస్తా: విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక విద్యుత్‌భవన్‌లో జిల్లా పర్యవేక్షణ అధికారి ఎం.ఉమాపతి సమగ్రతా ప్రతిజ్ఞను చదివి అధికారులతో ప్రమాణం చేయించారు. దేశ శ్రేయస్సు కోసం సమగ్రత సంస్కృతి" అనే థీమ్‌తో 2024 అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ నిర్వహించబడుతుందన్నారు. టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. ఓబులేష్, కర్నూల్ టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.శేషాద్రి పాల్గొన్నారు.

జాతీయస్థాయికి దివ్యశ్రీ ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర, ఓర్వకల్లు .. విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పాఠశాల స్థాయి ఆటలపోటీలలో (ఎస్‌జిఎఫ్) అండర్ 14 విభాగంలో సైక్లింగ్ పోటీలలో మీదివేముల ఉన్నత పాఠశాల విద్యార్థిని దివ్యశ్రీ మొదటి స్థానంలో నిలిచి, జాతీయస్థాయికి మన ఆంధ్రప్రదేశ్ తరుపున ఎంపికైందని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని, డీఈఓ శామ్యూల్‌పాల్‌కు ఈ విజయాన్ని సగర్వంగా అందజేస్తున్నామని, ఉత్తమ శిక్షణ ఇచ్చి దివ్యశ్రీ ఎంపికకావడానికి తోడ్పడిన ఫిజికల్ డైరెక్టర్ శేఖర్‌ను పాఠశాల హెచ్‌ఎం శీనివాసయాదవ్ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గోనెగండ్ల : అనంతపురం జిల్లా వజ్రాకరు మండలం, కోనకొండ్ల గ్రామానికి చెందిన కుమ్మరి హెమంద్రి(38) కర్నూలు జిల్లాలో కూతురుకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష ఉండటంతో పత్తికొండ చెరుకున్నారు. తన స్నేహితుడి కారులో ఉదయం కర్నూలుకు కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరారు. లింగదిన్నె క్రాస్ రోడ్ వద్ద లారీ ఢీకొనడంతో మృతి చెందాడు.

నవంబర్ 1న ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీ ప్రారంభం కావాలి

విశాలాంధ్ర, కర్నూలు..: జిల్లాలో నవంబర్ 1 వ తేది ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ మొదలవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పెన్షన్ పంపిణీ అంశం పై మునిసిపల్ కమిషనర్‌లు, ఎంపిడిఓ లతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడంలో కర్నూలు జిల్లా ముందంజలో ఉందని, సమిష్టి కృషి వల్ల ఇది సాధ్యమైందని అధికారులను, సిబ్బందిని అభినందించారు.. అదే విధంగా ఈసారి కూడా తొలి రోజే గరిష్ఠంగా పెన్షన్ లను పంపిణీ చేసి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ప్రతి 50 మంది పెన్షన్ దారులకు ఒక పెన్షన్ పంపిణీ అధికారిని నియమించి పెన్షన్ లను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 31 వ తేదీ సెలవు దినం అయినందున 30 వ తేదీనే పెన్షన్ మొత్తాన్ని బ్యాంకుల నుండి డ్రా చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ముందు రోజే పెన్షన్ల పంపిణీ గురించి పెన్షన్ దారులకు తెలియజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ నెలలో సచివాలయం సిబ్బంది చాలామందికి బదిలీలు జరిగినందున, కొత్త స్థానాలకు వెళ్లిన సిబ్బంది ముందుగానే పెన్షన్ దారుల గురించి అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. .. గత నెలలో వెనుకబడిన కౌతాళం, హొళగుంద,చిప్పగిరి, మద్దికేర మండలాల ఎంపీడీవోలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడారు.

జన నివాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలు తొలగించాలి

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్‌లో అధిక మద్యం షాపులను ఏర్పాటు చేసి మద్యం ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత టిడిపి కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) పట్టణ కార్యదర్శి యు. ఈరమ్మ తెలిపారు. అనంతరం ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయంలో మంగళవారం రోజున మహిళా సమాఖ్య ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షులు బి.వాణిమ్మ, కార్యదర్శి యు.ఈరమ్మ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో పెద్ద బావి దగ్గర మరియు కమిటీ సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలపై ఆ ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తక్షణమే ఆ రెండు మద్యం దుకాణాలను తొలగించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపుల సంఖ్యను విపరీతంగా పెంచడమే కాకుండా మద్యాన్ని ఆదాయ వనరుగా కూటమి ప్రభుత్వం చూస్తుందని, నాణ్యమైన మద్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం శోచనీయమని అన్నారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో ఉమ్మడి ఏపీలో మద్యపాన నిషేధాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రిగా వచ్చిన చంద్రబాబు నాయుడు దానికి తూట్లు పొడిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ మద్యం దుకాణాలను విచ్చలవిడిగా ఏర్పాటు చేశారని మద్యం రేట్లు తగ్గించి ప్రజలను మద్యం ప్రియులుగా మార్చారని, మద్యం ధరలు తగ్గించడం అటు ఉంచితే, నిత్యావసర ధరలు పెరిగిన దానిపై కూటమి నేతలు మాట్లాడకపోవడం బాధాకరం అన్నారు. సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు నాగ వేణి, ఉరుకుందమ్మ, వెంకట్, లక్ష్మి, సరోజా, ఈరమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి, అక్రమ దందా అరికట్టాలి

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు టౌన్ : స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు అవినీతి రాజ్యమేలుతుందని, తక్షణమే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని, అక్రమ దందాను అరికట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న పత్రిక సమావేశంలో తెలిపారు. భూములు మరియు ఇళ్ల స్థలాల వివరాలు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా చలాన కడితే సరిపోదని, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారులకు సరిపోయేటంత చలాన కడితేనే పని త్వరగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఈసీ మరియు నకలు డాక్యుమెంటు కోసం ప్రజలు పెద్ద ఎత్తున సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రావడం జరుగుతుందని, 30 ఏళ్లలోపు ఈసీ దరఖాస్తు చేసుకుంటే లేదా 30 ఏళ్ల పైబడి ఈసీ పొందాలంటే నకలు కంప్యూటర్ రైజ్డ్ కోసం, పాత రికార్డు నకలు కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా వసూలు చేయకుండా, దరఖాస్తు దారుల నుండి అధికంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ నిబంధనాల ప్రకారం ఫీజులు చెల్లిస్తే నెలలు తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారని, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పని త్వరగా కావాలంటే అధికారులు అడిగినంత చెల్లిస్తేనే వారి పని తొందరగా చేసి పెడతారని తెలిపారు. తక్షణమే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి దోపిడిని ప్రక్షాళన చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర,ఆస్పరి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుంకర ఉమాదేవి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి దొరబాబు పాల్గొన్నారు. ఎంపీడీవో గీతవాణి ఎంపీపీ, జడ్పీటీసీల ను శాలువ పూలమాలతో సత్కరించి సమావేశానికి ఆహ్వానించారు. మండలానికి రెండు కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు వస్తే పంచాయితీ తీర్మానాలు లేకుండా ఎలా పనులు మొదలు పెడతారని సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ ప్రశ్నించారు. చిగళి గ్రామంలో వర్షము వస్తే మెయిన్ బజార్‌లో నడిచి వెళ్ళడానికి, వాహనాలు పోవడానికి ఇబ్బందిగా ఉందని గతంలో సీసీ డ్రైనేజీకి ప్రతిపాదనలు పంపామని, అయితే పల్లె పండగ కార్యక్రమంలో ఊరికి దూరంగా ఉపయోగం లేని చోట ఇంజనీరింగ్ అధికారులు సిసి రోడ్డుకు భూమి పూజలు చేయడం జరిగిందని సర్పంచ్ ఎంపీటీసీ లకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదని అధికారులు సమావేశం తీసుకువచ్చాడు. ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ, అధికారులు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

టపాసులు అక్రమంగా నిల్వ ఉంచితే చర్యలు

విశాలాంధ్ర -చిప్పగిరి.. మండలంలో టపాసులు అక్రమంగా నిలువ ఉంచిన చట్ట వ్యతిరేకంగా టపాసులు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ హెచ్చరించారు.మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు పాత్రికేయుల సమావేశంలో ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ బాణసంచా విక్రయ అనుమతి కలిగిన దుకాణదారులు మాత్రమే టపాసులు విక్రయించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి ..



విశాలాంధ్ర మద్దికెర : నవంబర్ 12,13 వ తేదీలో ఆదోని పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ మహాసభ లను జయప్రదం చేయాలని, విద్యప్రైవేటీక రణ విద్యకార్పొరేటీక రణ విద్యాకాషాయకరణకు వ్యతిరేకం గా పోరాటాలు నిర్వహించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ 30 వ జిల్లా మహాసభలు ఆదోని పట్టణంలో నవంబర్ 12,13 వ తేదీలో జరుగుతున్న తరుణంలో మంగళవారం మద్దికెర స్థానిక ఏపీ మోడల్ కాలేజ్ లో ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పులింద్ర శ్రీకాంత్ మాట్లాడుతూ మహాసభలలో సుదీర్ఘంగా రెండు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ చేస్తామన్నారు. కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి జశ్వంత్, మండల ఉపాధ్యక్షులు తిప్పన్న, వేణు, అనిల్, జగన్, రంగన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిరండి

విశాలాంధ్ర ఆస్పరి : ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.

ఓటర్ల జాబితా ప్రచురణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2025 లో భాగంగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు ప్రచురించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి ముసాయిదాను ప్రచురించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ప్రతులను అందజేశారు. ఆర్.ఓ. రవీంద్ర బాబు మాట్లాడుతూ వచ్చే నెల 28వ తేదీ వరకు మార్పులకు అవకాశం కల్పించిందన్నారు.

సివిల్ జడ్జిని కలిసిన కమిషనర్

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ కార్యదర్శి, సినియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకటశేషాద్రిని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కోర్టులో సివిల్ జడ్జిని కలిసి పుష్పగుచ్చం ఇచ్చిన కమిషనర్, అనంతరం లోక్ ఆదాలత్‌లో ఉన్న నగరపాలక కేసులపై చర్చించారు

అభివృద్ధి పనులకు భూమి పూజలు

విశాలాంధ్ర : కోడుమూరు .. కోడుమూరు జడ్పిటిసి బి.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైసీపీ నేతలు సర్పంచ్ భాగ్యరత్నతో కలిసి మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ కోడుమూరు పట్టణంలోని బిసికాలనీ,కోటవీధి,ఎస్సీ కాలనీ,శాంతినగర్ తదితర వీధులలో డ్రైనేజీలు, సిసి రోడ్లు వంటి పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 30లక్షల నిధులతో ఆయా వీధుల్లో 15చోట్ల అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

నూతన ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-ఆదోని : ఆదోని నియోజకవర్గం లో ఎమ్మార్వో, ఆర్డీవో, సబ్ రిజిస్టర్ నూతన భవనాలు ఏర్పాటుకు నిధులు కేటాయించాలని మంగళవారం రెవిన్యూ స్టాంప్‌ల మంత్రి సత్యప్రసాద్‌కు విజయవాడలో వినతి పత్రం ఇచ్చామని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా ఏళ్లుగా ఆదోని పట్టణంలో పాత భవనాల్లో అధికారులు తమ కార్యకలాపాలు చేపడుతున్నారని తెలిపారు. అధికారుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర, సి.బెళగల్. బూరాండొడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వీరేశమ్మ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ నుంచి జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు మహిధర్ ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (కే జి ఎఫ్) లో భాగంగా కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన హాకీ పోటీలలో మహీధర్ ఉత్తమ ప్రతిభ కనబరిచారని, వ్యాయామ ఉపాధ్యాయుడు సత్య కుమార్ తెలిపారు. నవంబర్ 8న అనకాపల్లి జిల్లా నక్కలపల్లిలో జరగనున్న కేజీఎఫ్ హాకీ పోటీలలో మహిదర్ పాల్గొంటాడన్నారు. రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ నుంచి జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు బూరందొడ్డి హై స్కూల్ విద్యార్థిని వీరేశ ఎంపికయ్యాడు.

విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర నందవరం .. ఈ నెల 28వ తేదీన కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ హాకీ పోటీలలో కనకవీడు జెడ్పిహెచ్ స్కూల్ విద్యార్థులు అండర్ 17 విభాగంలో రవీంద్ర, అనసూయ, రూప, అండర్ 14 విభాగంలో ప్రకాష్, శిరీష, శారదలు రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారు. వీరికి మంగళవారం హెచ్‌యం గౌరమ్మ అభినందనలు తెలిపారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పెద్దకడబూరు : స్థానిక పాత పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కర్నూలు అమీలియో ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని టీడీపీ రైతు విభాగం రాష్ట్రఅధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి, ఎస్ఐ నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 30, అక్టోబరు 2024

ట్రాన్స్ జెండర్‌లకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

విశాలాంధ్ర. బ్యూరో. కర్నూలు. : రాష్ట్ర ప్రభుత్వం తరపున ట్రాన్స్ జెండర్‌లకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ పి.రంజిత్ బాష పేర్కొన్నారు.. మంగళవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ట్రాన్స్ జెండర్‌లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్ జెండర్లు అందరికీ ట్రాన్స్ జెండర్ కార్డులతో పాటు అర్హులైన వారందరికీ ఆరోగ్య శ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అందించేలా చర్యలు తీసుకోవాలని చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..ట్రాన్స్ జెండర్ లలో నైపుణ్యత కలిగి ఉన్నవారికి సొంతంగా వ్యాపారం చేసేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్, వివిధ కార్పొరేషన్ల అధికారులను ఆదేశించారు..ట్రాన్స్ జెండర్లలో ఆసక్తి ఉన్న వారికి టైలరింగ్, ఎలక్ట్రిసిటీ, సాఫ్ట్ స్కిల్స్ తదితర నైపుణ్య సంబంధిత అంశాల్లో శిక్షణను ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు.. జిల్లాలో ఉన్నటువంటి 660 ట్రాన్స్ జెండర్‌ల విద్యార్హత, వారు చేస్తున్న పని వివరాలకు సంబంధించిన డేటా రిపోర్ట్ తయారు చేయాలని, తద్వారా జాబ్ మేళాలు నిర్వహించిన సమయంలో వారికి సమాచారం ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకునేందుకు వీలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు..

జిల్లాలో ట్రాన్స్ జెండర్ లు ఎంతమంది ఉన్నారనే వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే ఆసక్తి ఉన్న వారిని స్వయం సహాయక సంఘాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి ని ఆదేశించారు.

. ట్రాన్స్ జెండర్లకు హార్మోన్ల అసమతుల్యత, మానసిక సమస్యల వంటి ఆరోగ్య సమస్యలకు వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్, డీఎంహెచ్వో గైడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లను ఎవరైనా వేధించినా, దుర్భాషలాడినా పోలీస్ స్టేషన్లకు ఏ సమయంలో వచ్చి ఫిర్యాదు చేసినా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు..కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి, డీఎంహెచ్వో డా.భాస్కర్, వివిధ ప్రతిభావంతుల సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

రెండో పంటకు సిద్ధమవుతున్న ఆయకట్టు రైతులు

విశాలాంధ్ర, హొళగుంద: మండలంలో ప్రవహించే ఎల్ఎల్సి దిగువ కాలువ, బోరు బావులు, వేదవతి నది, వంకల్లో సాగునీటి ఆయకట్టు భూముల్లో రెండో పంట కోసం రైతన్నలు సిద్ధమవుతున్నారు. తుంగభద్ర జలాశయంలో 101 టిఎంసిల నీరు నిల్వ ఉండడమే కాక 15 000 క్యూసెక్కు నీరు జలాశయంలోకి చేరుతుంది. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న సందర్భంగా వేసవి పంట రెండో పంట కోసం ఆయకట్టు రైతులు ఆర్ ఎన్ ఆర్, గంగా కావేరి, 93, సోనా మసూరి మేలు రకం విత్తనాల కొనుగోలు కోసం బిజీగా ఉన్నారు. ఎరువులు అంగళ్లకు రైతులువెళ్లి వరి విత్తనాలను కొనుగోలు చేసి వాహనాల ద్వారా గ్రామాలకు తరలిస్తున్నారు. ఖరీఫ్ వరి పంటలు కోతదశకు వచ్చాయని రెండో పంటకు వరి విత్తనాలు వేసి వరి నాట్లు వేయడానికి భూముల్లో పనులు చేస్తున్నామని ఆయకట్టు రైతులు గాలి వీరభద్ర గౌడ, చాకలి మల్లికార్జున, వేణు, తెలిపారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిశాయని పంట దిగుబడి ఆశించిన స్థాయిలో వస్తే వరి గింజలకు మంచి ధర లభిస్తే గిట్టుబాటు అవుతుందని రైతులు పేర్కొన్నారు. రెండో పంట బాగా పండితే ఎక్కువ లాభాలు గడిస్తే పంటలకు పెట్టిన పెట్టుబడితో పాటు చేసిన అప్పులు తీరుతాయని అన్నారు. వరి గింజల కోసం రైతన్నలు ఆదోని, ఆలూరు, బళ్ళారి, సిరుగుప్ప, గంగావతి, కంప్లీ తదితర పట్టణ ప్రాంతాలకు తరలి వెళు న్నారు. ప్రభుత్వమే వరి గింజల విత్తనాలను సరఫరా చేస్తే ఎంతో అనుకూలమవుతుందని మండలంలోని రైతులు కోరారు

హొళగుందలో ఆగని వలసల పరంపర..

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుందలో వలస బండి లు ఆగకుండా రోజు హైదరాబాద్, గుంటూరు, షాపు ర, విజయవాడ పట్టణ ప్రాంతాలకు వ్యవసాయ కూలీలు తరలిపోతున్నారు. బ్రతుకు తెరువు కోసం వలస కూలీలు పిల్ల పాపాలతో తట్ట బుట్ట నెత్తికెత్తు కొని వాహనాల్లో తరలిపోతున్నారు. ఉపాధి పనులు లేక తాము వలస వెళు తున్నామని వలస కూలీలు వాపోయారు. వలస కూలీలతో పాటు విద్యార్థులు, పిల్లలుసైతం తరలి వెళ్లడంతో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం తక్కువగా కనబడుతుంది. వలసలకు కూలీలు వెళ్లడం వల్ల పిల్లలు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్న సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపించారు. వార్డ్ మెంబర్ మల్లయ్య మాట్లాడుతూ రోజుకు వలస కూలీల సంఖ్య పెరుగుతూ వస్తుందని అందువల్ల వెంటనే సంబంధిత అధికారులు సీజనల్ హాస్టల్ ప్రారంభించి వలస కూలీల పిల్లలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూలీలు వలస పోవడం వల్ల వ్యవసాయ పనులకు కూలీల కొరత ఏర్పడిందని అన్నారు. వ్యవసాయ కూలీలు వలస వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకుంటే ఎంతో అనుకూలం అవుతుం దని మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఎంఈఓ 1 సత్యనారా యణ మాట్లాడుతూ ఇప్పటికే రెండు సీజనల్ హాస్టల్ కోసం ప్రతిపాదనను అధికారులకు పంపించామని అదనంగా సీజనల్ హాస్టల్ కావాలంటే అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే ప్రారంభిస్తామని అన్నారు. వలస కూలీల పిల్లలకు చదువు కోసం అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు.

31వ తేదీన కర్నూలు జిల్లా సీనియర్ షూటింగ్ బాల్ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్.. కర్నూలు పట్టణంలోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో కర్నూలు జిల్లా సీనియర్ బాలుర మరియు బాలికల జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 31 వ తేదీన (గురువారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులతో పాటు క్రీడా నైపుణ్యం కనబరచి జిల్లా జట్టుకు ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని , ఆసక్తిగల క్రీడాకారులు గురువారం ఉదయం 9:30 గంటలకు హాజరు కావచ్చునని తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక రైతు సేవా కేంద్రంలో సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసం సమాచారం పొందే హక్కు వుంటుందన్నారు. అలాంటప్పుడు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతతో వారు అడిగిన సమాచారం 30 రోజుల లోపల అందించి వారినుండి రశీదు పొందవలెనని తెలిపారు. సమాచారం కోసం సమాచార అధికారిని సంప్రదించాలని, సమాచారం సంతృప్తి చెందనట్లయితే అప్పీలేట్ అధికారిని సంప్రదించవచ్చునన్నారు.

రక్తదానం శిబిరంలో అమరవీరులకు జోహార్లు ..

విశాలాంధ్ర-కల్లూరు: పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఉలిందకొండ గ్రామానికి చెందిన ఈ విఆర్ గ్రూప్ సభ్యులు స్థానిక ఎస్సై ధనుంజయ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామానికి చెందిన యువత ఎస్సై ధనుంజయ అధ్యక్షతన ఓర్వకల్లు మండలంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్లి రక్తదానం చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు నాయుడుకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత వారి ఆశయ సాధనకై పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీకాంత్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే ..

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల : మంగళవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజ్ ఆడిటోరియం "ఉద్భవ 2024" పేరుతో మొదటి సంవత్సరం విద్యార్థులకు "ఫ్రెషర్స్ డే" నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యు కేషన్ మరియు జనరల్ హాస్పిటల్ మాజీ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రంగారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు వైట్ పేపర్ లాంటి వాళ్ళని వైద్య విద్య అనేది సుధీర్ఘ ప్రయాణం అని అందుకు వారికి నిరంతర మోటివేషన్ అవసరం అన్నారు. వైద్య విద్య ఎంతో ఉన్నతమైనదని, పేద ప్రజల ఆరోగ్య ఇబ్బందులు, ప్రాణాలను కాపాడేది ప్రభుత్వ వైద్యశాలలని వైద్య విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో అంకితభావంతో మెలగాలని, అధ్యాపకుల మెంటార్షిప్‌లో ఉత్తమ వైద్యులుగా తీర్చిదిద్ద బడాలని కోరారు. కర్నూల్ మెడికల్ కాలేజీలో సీటు పొంది విద్యానభ్యసించడం అంటే గొప్ప విషయం అని ఎంతోమంది ప్రముఖులకు విద్యానందించిన గొప్ప సంస్థ అని కొనియాడారు.

మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసిమ్మ మాట్లాడుతూ ఎంత పట్టుదలతో మెడికల్ కాలేజీ సీటు సాధించి వచ్చారో అంతే పట్టుదల వైద్య విద్య పూర్తయ్యేంతవరకు చూపాలని అన్నారు. తోటి విద్యార్థులతో, సీనియర్ విద్యార్థులతో కార్డియల్ రిలేషన్స్ మెయింటైన్ చేయాలని కె.యం . సి కీర్తి పెరిగేలా నడుచుకోవాలన్నారు. సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకి కమ్యునికేషన్ స్కిల్స్ ముఖ్యమని అధ్యాపకులతో, సీనియర్స్ తో మంచి సంబంధాలు ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులచే హిపోక్రేటిక్ ఓథ్ చేయించడం, విద్యార్థులకి యాప్రాన్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి రీజినల్ ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు, అర్థో ప్రొఫెసర్ నూతన సూపరిండెంట్ డా.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్ రేణుక, డాక్టర్. సాయి సుధీర్, వివిధ డిపార్మెంట్‌ల ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేసిన ఈఓఆర్‌డి

విశాలాంధ్ర, మిడుతూరు : మండల పరిధిలోని రోళ్ళపాడు గ్రామ పంచాయతీ అలగనూర్ సచివాలయాన్ని ఈవోఆర్డీ సంజన్న మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేశారు .ట్యాంకులు పరిశుభ్రత క్లోరినేషన్,నీటి పరీక్షల రిజిష్టర్లు ,రికార్డులు పరిశీలించారు.రెండు గ్రామాలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేసి అవి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర, మంత్రాలయం : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ప్రారంభం కానుంది. గ్యాస్ కనెక్షన్, రేషన్, ఆధార్ కార్డు ఉన్నవారు గ్యాస్ డీలర్ వద్ద చేయించుకోవాలి. పూర్తి సొమ్ము చెల్లించి సిలిండరు తీసుకుంటే 2 రోజుల్లో ప్రభుత్వం డబ్బు జమ చేస్తుంది. సమస్య ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 1967కి ఫోన్ చేయా లి. మొదటి సిలిండరును మార్చి 31 లోపు, రెండోది జులై 31, మూడోది నవంబరు 30లోపు తీసుకోవచ్చని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి తెలిపారు.

నూతన జంటను ఆశీర్వదించిన మంత్రి బీసీ దంపతులు

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : రాంకో సిమెంట్ పరిశ్రమ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు కుమారుడు డాటీ సాయి శివ జయంత్,రేణుక ల నూతన జంటను రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,ఇందిరమ్మ దంపతులు ఆశీర్వదించారు. మంగళవారం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో రాంకో పరిశ్రమ క్వటర్స్ లో నివాసముంటున్న యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు ఇంటికి వెళ్లి నూతన దంపతులను కలిసి ఆశీర్వదించి వివాహ కానుకలను అందించారు. అక్కడికి విచ్చేసిన మంత్రి బిసి దంపతులకు రెడ్డి నాగరాజు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. రెడ్డి నాగరాజు కుమారుడు డాక్టర్ సాయి శివ జయంత్,రేణుకల వివాహ మహోత్సవం ఇటీవల జరిగింది.

రాష్ట్రస్థాయి పోటీలకు కోడుమూరు జివిఆర్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర : కోడుమూరు .. కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా క్రికెట్, కబడ్డీ జిల్లాస్థాయి అండర్-14 పోటీలలో తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సురేంద్రనాయుడు తెలిపారు.ఈ మేరకు ఆయన మంగళవారం పట్టణంలోని స్థానిక జివిఆర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తైమూర్ భాషతో కలిసి సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా కర్నూల్ లోని స్టేడియం నందు నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 14, 17 పోటీలలో జరిగిన క్రికెట్,కబడ్డీ ఆటలలో జివిఆర్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి రాఘవ అండర్ 14 క్రికెట్, అండర్ 14 కబడ్డీలో 9వ తరగతి చదువుతున్న కేరాజశేఖరరెడ్డి అనే విద్యార్థితో పాటు ఇరువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.అండర్ 14 విభాగంలో క్రికెట్,కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం తైమూర్ భాష, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ గాజుల కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

భూ సమస్యలను పరిష్కరిస్తాం ..

విశాలాంధ్ర. సి.బెళగల్. గతంలో రీసెర్వేలో జరిగిన భూ సమస్యల పరిష్కారం కొరకు గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో రెవెన్యూ అధికారులతో కలిసి రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. రెవెన్యూ గ్రామ సభకు రైతుల నుంచి భూ సమస్యలపై 124 అర్జీలు వచ్చినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూ సమస్యల కొరకు గ్రామ సభలో వచ్చిన అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కరించేటట్లు చూస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు సర్వేయర్ నాగభూషణం, డిప్యూటీ తాసిల్దార్ పురుషోత్తం, ఆ గ్రామ వీఆర్వో శేఖర్ తదితర రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నా రు.

ద్విచక్ర వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైమ్: రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం వాహనాల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు వాహనం ఆర్సి, పొల్యూషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు నంబర్ ప్లేట్ ముందు, వెనుక భాగం ఏర్పాటు చేయకపోతే అలాంటి వారికి రుసుము విధిస్తామని హెచ్చరించారు. ఆటోవాలాలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ ఈ అంతరాయం కలగకుండా నడుచుకోవాలన్నారు. దుకాణదారులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్.

విశాలాంధ్ర - పాములపాడు :- అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి నా సంఘటన మండల పరిధిలోని వానాల గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై సురేష్ బాబు వివరాల మేరకు మంగళవారం వానాల గ్రామంలో బాలప్పగారి రామకృష్ణుడు అను వ్యక్తి తన ఇంటి వద్ద మద్యం అమ్ముతుండగా, విషయం తెలుసుకుని పోలీస్ బృందంతో దాడి చేసి పట్టుకొని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 180 యం ఎల్ గల 21 రాయల్ లారెన్స్ విస్కీ బాటిల్స్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సురేష్ బాబు తెలిపారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చు

నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల

విశాలాంధ్ర బనగానపల్లె: బనగానపల్లె ఏపీ మోడల్ స్కూల్ నందు రెడ్ క్రాస్ సొసైటీ తరఫున స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ బనగాన పల్లె మండల రెడ్ క్రాస్ చైర్మెన్ ఎస్ సైఫుల్లా ఆధ్వర్యంలో రక్తదానం పై అవగాహన సీజనల్ వ్యాధుల నివారణ గురించి పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు సూచనలు చేశారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మరియు రెడ్ క్రాస్ మెంబర్స్ హనుమంతు, జహీర్ భాష, ఈ సి మెంబర్ నాగ సురేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

కార్డియోగ్రఫీ మిషన్ కొనుగోలుకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర , కర్నూలు వైద్యశాల : కలర్ డాప్లర్ 2డి కార్డియోగ్రఫీ మిషన్ ఒకటి కొనుగోలు కోసం కర్నూలు మెడికల్ కాలేజ్ వారు గతంలో పిలిచిన టెండర్లు నేటితో గడువు ముగియడంతో జాయింట్ కలెక్టర్ టిపిసి ఆదేశాల మేరకు ఈ గడువు ను నవంబర్ నెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మంగళవారం ఓ ప్రకటనలు తెలిపారు.మిగతా వివరాలకు వెబ్సైటు ను సంప్రదించవలసినదిగా చెప్పారు.

సౌత్ జోన్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ కి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - ఆదోని : రాయలసీమ యూనివర్సిటీ సౌత్ జోన్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ కు ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు, జ్యోతి ర్మయి కళాశాల విద్యార్థి ఎంపిక అయ్యారని కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్ర టరీ అమర్ ప్రకాష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి నవంబర్ మూడో తేదీ వరకు చెన్నైలో జరిగే రాయలసీమ యూనివర్సిటీ సౌత్ జోన్ నేషనల్ కబడ్డీ పోటీలకు ఆదోని విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆదోని నుండి క్రీడాకారులు ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ సతీష్, ఫస్ట్ ఇయర్ అవినాష్ తో పాటు జ్యోతిర్మయి కళాశాల జమ్మన్న ఎంపికయ్యారని తెలిపారు.

సేంద్రియ ఎరువులు ఉపయోగించండి

విశాలాంధ్ర, బనగానపల్లె : రసాయన ఎరువులను అవసరమైనంత వరకు మాత్రమే వాడుకుని భవిష్యత్ తరాలకు ఆరోగ్యవం తమైన భూమిని ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రమణయ్య సుధాకర్‌లు పేర్కొన్నారు. స్పీక్ అండ్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్ రీజినల్ మేనేజర్ వివివి రమణారెడ్డి, సేల్స్ సిబ్బంది శివశంకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకున్న తర్వాతనే అవసరమైన అంతమేరకు రసాయనిక మందులు వాడాలని, వీలైనంతవరకు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

విశాలాంధ్ర. నందికొట్కూరు : గ్రామాలలోని భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ సోమేశ్వరి అన్నారు. మంగళవారం కొణిదెల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.భూ సమస్యలపై ఫిర్యాదులు చేస్తే విచారణ చేయించి సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ తాసిల్దార్ సోమేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్, సర్పంచ్ కొంగర నవీన్, వీఆర్వోలు సురేష్ నాయుడు, సుజిత, ఆనంద్, నవ్య,స్వాములు, నరసింహ, రంగన్న పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం.. కేసు నమోదు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండలంలోని నాగలాపురం గ్రామానికి చెందిన దిబ్బనదొడ్డి శ్రీహరి చెల్లెలు అదృశ్యమైనట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. తన చెల్లెలు బహిర్భూమికి అని బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, చుట్టుపక్కల ఎంత వెదకినా దొరకలేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. 2న మానసిక వికలాంగులకు ఉచిత వైద్య శిబారం

2న మానసిక వికలాంగులకు వైద్య సేవలు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఉత్తరువుల మేరకు కర్నూలు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి మార్గదర్శనంలో, కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, కర్నూల్ ప్రకాష్ నగర్‌లో అంబికా శిశు కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మానసిక వికలాంగులకు, మూగ, చెవిటి, కంటి పరీక్షలు, పరీక్షలు సంబంధిత డాక్టర్లచే ఉచిత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని మానసిక వికలాంగులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

బీఈడీ విద్యార్థులకు మరొక అవకాశం

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.టి. కె.నాయక్ ఆదేశాల మేరకు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బీఈడీ) 2015, 2016, 2017, 2018,2019 సంవత్సరంలో చేరి తమ కోర్సు పూర్తి చేసుకోలేని వారికి విశ్వవిద్యాలయం ఒక అవకాశాన్ని కల్పించింది. ఈ సంవత్సరం చేరిన విద్యార్థులు ఏ సెమిస్టర్‌లో నైనా ఫెయిల్ అయిన సబ్జెక్టులో దరఖాస్తు చేసుకోవడానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యార్థులు తమ దరఖాస్తులను తగిన రుసుము చెల్లించి ఆయా కళాశాలలో ప్రధానోపాధ్యా యులకు ఇవ్వాల్సిందిగా ఒక ప్రకటనలో తెలిపారు.

రీ సర్వేలపై గ్రామసభ..

విశాలాంధ్ర-చాగలమర్రి + మండలం లోని ముత్యాలపాడు మండల సర్వేయర్ మద్దిలేటి మంగళవారం రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి తక్కువ పడటం, ఎక్కువగా పడటం, ఒకరి భూమి ఇంకొకరికి ఆన్‌లైన్లో ఎక్కటం వంటి వాటిపై పలు అర్జీలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు ప్రసాద్ రెడ్డి,పద్మశేఖర్, సర్వేయర్లు,విఆర్ఏలు పాల్గొన్నారు.

రైతులకు మినుము విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో ఏవో పవన్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడి అంజనేయ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూమంచి విత్తనాలతో మంచి లాభం కలుగుతుంది కనుక రైతులు విత్తన శుద్ధి చేసుకోవాలని,ప్రారంభ దశలలో తెగులు మరియు వ్యాధుల బారిన పడకుండా విత్తన శుద్ధి ప్రక్రియ ఒక రక్షణ కవచంగా పనిచేస్తుంది. విత్తనాన్ని శుద్ధి చేయటం వలన విత్తనాలను ఎక్కువ కాలం నిల్వ చేసుకోవచ్చు. అనంతరం మినుము విబిఎన్8 రకం విత్తనాలు, ఏ పంట నమోదు భౌతిక రసీదులు రైతులకు పంపిణీ చేశారు. సర్పంచ్ సర్దార్ మియా, గ్రామ రైతులు, వ్యవసాయ విస్తరణ సహాయకులు మహేంద్ర స్వర్ణలత, పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తూ ఉందని తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అర్.జంబులదిన్నె గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామంలో గతంలో 430 మంది రైతులకు సంబంధించి 1,601.40 ఎకరాల్లో రీ సర్వే చేయడం జరిగిందన్నారు. రీ సర్వేలో తప్పులు జరిగాయని సరిదిద్దాలంటూ గ్రామానికి చెందిన 27 మంది రైతులు దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ బాబు, మండల సర్వేయర్ విజయలక్ష్మి, వీఆర్వో లక్ష్మీచెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ఠ మహోత్సవాలు

విశాలాంధ్ర-చాగలమర్రి పట్టణంలోని కోటగడ్డ వీధిలో వెలసిన అత్యంత మహిమానిత్వమైన సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు రెండో రోజు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వేదపండితులు శ్రీనివాస శర్మ బృంధం ఆధ్వర్యంలో వేదమంత్రో ఛ్ఛారణల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రధాన కలశ స్థాపన,నవగ్రహ పూజ, రక్షాబంధనం, కలశారాధన, జలాధివాసం, గణపతి హోమం,రుద్ర, దుర్గా, నవగ్రహ హోమాలు చేసారు.అనంతరం భక్తులకు మహా మంగళహారతి ఇచ్చి, తీర్థప్రసాదాలను అందజేసారు.

రక్తదాన ఆవశ్యకతపై అవగాహన

విశాలాంధ బనగానపల్లె : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.యస్ లలిత ఆదేశాల మేరకు జంతుశాస్త్రశాఖ ఆధ్వర్యం లో రక్తదాన ఆవశ్యక`తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రజల్ని చైతన్యపరచడంతోపాటు రక్తదానం చేసే విషయంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని, మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల చైర్మన్ డి .పి . దస్తగిరి మాట్లాడుతూ రక్త దానం అనేది ప్రాణదానంతో సమానమని .8 నుంచి 65 సంవత్సరాల ఆరోగ్య వంతులైన పురుషులైతే సుమారు 3 నెలలకు ఒక సారి , స్త్రీ లైతే 4 నెలలకు ఒక సారి రక్త దానము చేయవచ్చన్నారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్. మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ రక్తదానం చేస్తే బలహీన పడిపోతామనే భయంతో రక్తం దానం చేయడానికి వెనకడుగు వేస్తున్నారు. ఒక వ్యక్తి తన జీవితకాలంలో దాదాపు 168సార్లు రక్తదానం చేయ్యొచ్చని చెడు అలవాట్లు ఉన్నవారు, హెపటైటిస్ బీ,సీ, హెచ్ఐవీ, రక్తపోటు అధికంగా ఉన్న వారు రక్తం దానం చేయడానికి అనర్హులని అన్నారు. కార్యక్రమంలో అధ్యాప కులు టిసూర్యనారాయణ రెడ్డి, డా.రామకృష్ణ,డా సుధాకర్ రెడ్డి, నీతమ్మ, కౌసల్య దేవి, రామన్న నాగరాజా రెడ్డి, వరలక్ష్మి, రవికుమార్ పాల్గొన్నారు.

మడుగులా మారుతున్న కాలేజీ బైపాస్ రోడ్డు.

విశాలాంధ్ర - వెలుగోడు: పట్టణంలోని కాలేజీ బైపాస్ రోడ్డులో నిత్యము తెలుగంగ నీళ్లు ప్రధాన రహదారిపై వాహనదారులు, ప్రజలు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. పొలాలకు సాగునీటిని డ్రైనేజీ కాల్వ ద్వారా తీసుకపోతున్నారు. డ్రైనేజీ కాల్వ పూడికతో నిండిపోవడం వల్ల, కాల్వ గట్లు సక్రమంగా లేకపోవడం వల్ల, అక్కడక్కడ నీళ్లు ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్నాయి. పలుమార్లు తెలుగంగ నీళ్లు ప్రధాన రహదారిపై పారడం వల్ల కాలనీవాసులు , వాహనదా రులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు డ్రైనేజీ కాలువలో పూడికను తొలగించి, డ్రైనేజీ కాలువ గట్లు సక్రమంగా నిర్మాణం చేయాలని, ప్రధాన రహదారి పై తెలుగు గంగ నీళ్లు పారకుండా తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

2న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుంద మండల సర్వసభ్య సమావేశం నవంబర్ రెండో తేదీన ఎంపీపీ తంబాకు నూర్జహాన్ బి అధ్యక్షతనలో జరుగు తుందని ఎండిఓ విజయ లలిత మంగళవారం తెలిపారు. సర్వసభ్య సమావేశం లో గృహ నిర్మాణం, ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశు వైద్య, వైద్య, విద్యుత్‌తో పాటు అనేక శాఖల గురించి నివేదిక చదవడం జరుగుతుం దని అన్నారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చర్చ జరుగుతుందని ఎంపీటీసీలు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు, సర్పంచులు, మండల అధికారులు హాజరు కావాలని కోరారు.